పేదల సంక్షేమానికి ప్రాధాన్యం



తాజంగిలో గ్రామస్తులకు సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి



చిలకలపుట్టులో గిరిజనులకు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, చిత్రంలో ఎంపీపీ రాజుబాబు, జెడ్పీటీసీ మత్స్యలింగం



గ్రామస్తులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

చింతపల్లి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమానికి అధిక ప్రాధాన్యమిస్తున్నట్టు పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని తాజంగి పంచాయతీ పరిధిలోని పాతతాజంగి, రామాలయంవీధి, పెదపేట, రోడ్‌లైన్, పెదగూడ, తిక్కరపాడు, గిద్దలపుట్టు, వంతమామిడి గ్రామాల్లో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో 445 గడపలను ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సందర్శించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుతీరు, వలంటర్ల, సచివాలయ వ్యవస్థ పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరి గుండెల్లో గూడుకట్టుకునే విధంగా సీఎం జగన్ పాలన సాగుతుందన్నారు. దీని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలు చేస్తున్నాయన్నారు. జనసేన నేత పవన్ కల్యాణ్ అనుసరిస్తున్న తీరుతో ఆ పార్టీ నాయకులు విసుగెత్తిపోయారని, టీడీపీ పంచన చేరడం సిగ్గుచేటన్నారు. టీడీపీ నాయకుడు లోకేష్ పాదయాత్రతో ఒరిగేదేమీలేదన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న కుట్ర రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని, వారికి బుద్ధి చెబుతారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు వైఎస్సార్‌సీపీకే బ్రహ్మరథం పడతారని స్పష్టం చేశారు. ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు నరసింగరావు, ఎంపీపీ అనూషా దేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, సర్పంచ్‌లు మహేశ్వరి, వి.సోమరత్నం, వైస్ ఎంపీపీ గోపి నాయక్ శారద, మండల పార్టీ అధ్యక్షుడు రవి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల అభ్యున్నతే లక్ష్యం:
అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

హుకుంపేట: జగనన్న పాలనలో ప్రతీ పేదవాడికి సంక్షేమ పథకాల ద్వారా మేలు కలుగుతోందని అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని శోభకోట పంచాయతీ చిలకలపుట్టు, కాంగాండువా, గొడిబిరి గ్రామాల్లో బుధవారం ఎమ్మెల్యే పాల్గుణ స్థానిక నాయకులతో కలిసి చలిని సైతం లెక్కచేయకుండా తెల్లవారు పర్యటించారు. పూలమాలతో గిరిజనులు స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో 197 గడపలను ఎమ్మెల్యే పాల్గుణ సందర్శించారు. ఇంటింటికీ వెళ్లి యోగక్షేమాలు తెలుసుకొని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. గడప గడప ద్వారా ప్రజల కష్ట సుఖాలను తెలుసుకోవడం చాలా సంతోషం ఉందని గిరిజనులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ గిరిజనుల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గ్రామల్లో అన్ని మౌలిక సదుపాయలు కల్పిస్తామన్నారు, త్వరలో రోడ్డు సమస్య తీరుస్తామన్నారు. ఎంపీపీ కూడా రాజుబాబు, జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం జిల్లా వ్యవసాయ సలహామండలి సభ్యుడు ఎం.విశ్వేశ్వరరావు, సొసైటీ బ్యాంకు చైర్మన్ రామకృష్ణ, సర్పంచ్‌లు ఎం.చిన్నారావు, ఎస్.వెంకట పూర్ణిమ, ఈశ్వరమ్మ, సాంబ, ఎంపీటీసీలు సభ్యులు నాగరాజు, కొండమ్మ, నాయకులు అనిల్, మహేష్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు:
రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

చింతూరు: అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందిస్తోందని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. మండలంలోని సింగన్నగూడెం, మామిళ్లగూడెం గ్రామాల్లో బుధవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో 200 గడపలను సందర్శించారు. ఇంటింటికీ వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ, ప్రభుత్వం పథకాలపై లబ్ధిదారులను నేరుగా కలిసి అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో ముంపు గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి నష్ట పరిహారంతో పునరావసం కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. గత ఏడాది వరదలు కారణంగా ఇళ్లలు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఎస్టీ కమిషన్ సభ్యుడు చిచ్చడి మురళి, ఎంపీడీవో రవిబాబు, ఎంపీపీ అమల, మండల పార్టీ కన్వీనర్ రామలింగరెడ్డి, నాయకులు కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, జయరాజు, సీతరామయ్య, సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

వీఆర్ పురం: మండలంలో ప్రత్తిపాక, గుండుగుడెం గ్రామాల్లో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో 200 గృహాలను సందర్శించి, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, అందిస్తున్న సుపరిపాలన దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా వేలాది ఎకరాల్లో కొండపోడు భూములకు పట్టాలిచ్చిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఎస్టీ కమీషన్ సభ్యుడు చిచ్చడి మురళి, తహసీల్దార్ ఎస్.శ్రీధర్, ఎంఈఓ వి.వి.లక్ష్మీనారాయణ, ఎస్ఐ తెల్లం దుర్గాప్రసాద్, సెక్రటరీ పి.వెంకటేష్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ఎంపీటీసీ సభ్యులు బి.విజయలక్ష్మి, ఎం.రమాదేవీ, సర్పంచ్ పి.రామారావు, మండల పార్టీ కన్వీనర్ పి.గోపాల్, చింతూరు మండల కన్వీనర్ వై.రామలింగారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ బి.సత్యనారాయణ, ఎస్టీ, ఎస్సీ మానీటరింగ్ కమిటీ సభ్యుడు బాలు, నాయకులు గంగులు, మురళి, జయరాజ్, , వెంగళరావు, నరేష్ కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్టుల జారీ ప్రక్రియ సరళతరం చేయాలి

- అరకు ఎంపీ మాధవి
- ఉదయపూర్‌లో పాస్‌పోర్టు కార్యాలయం సందర్శన



అరకు ఎంపీ మాధవికి స్వాగతం పలుకుతున్న పాస్‌పోర్టు కార్యాలయ అధికారులు

కొయ్యూరు: పాస్‌పోర్టుల జారీ ప్రక్రియను సరళీకరణ చేస్తూ తక్కువ సమయంలో వాటిని ఇచ్చే విధంగా చూడాలని అరకు ఎంపీ గొడ్డేటి మాధవి అన్నారు. ఆమె రాజస్థాన్‌లో ఉదయపూర్‌లో బుధవారం నిర్వహించిన విదేశీ వ్యవహారాల కమిటీ స్టడీటూర్‌లో పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఆమె అక్కడ పాస్‌పోర్టు కార్యాలయాన్ని సహచర ఎంపీలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమెను కార్యాలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఆమె మాట్లాడుతూ ఎక్కువ మంది విదేశాలకు వెళ్లే అవకాశం ఉండడంతో పాస్‌పోర్టు కీలకమన్నారు. వాటిని సాధ్యమైనంత త్వరలో ఇచ్చే విధంగా చూడాలన్నారు. ఈ సందర్భంగా ఆమెకు పాస్‌పోర్టు జారీ నిబంధనలు తదితర అంశాలను కార్యాలయ అధికారులు తెలియజేశారు.

నిబంధనలు పాటించాలి



మైదాన ప్రాంత వ్యాపారులతో మాట్లాడుతున్న మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ రాజారమేష్

అనంతగిరి: కాశీపట్నం వారపు సంతను మార్కెట్ కమిటీ చైర్మన్ కిల్లో రాజారమేష్ బుధవారం సందర్శించారు. వ్యాపారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలన్నారు. నాసిరకం వస్తువులు విక్రయించినా, తూకాల్లో మోసాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మార్కెట్ యార్డు కమిటీ డైరెక్టర్ సూర్యానారయణ, ఎంపీటీసీ తౌటినాయుడు, నాయకులు స్వామి, గంగులు తదితరులు పాల్గొన్నారు.

సామాన్యుడి వజ్రాయుధం ఓటు హక్కు



దుంబ్రిగుడలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు



అనంతగిరిలో సీనియర్ సిటిజన్‌ను సన్మానిస్తున్న డిప్యూటీ తహసీల్దార్ ఎర్రపాత్రుడు తదితరులు



హుకుంపేటలోని ర్యాలీలో పాల్గొన్న తహసీల్దార్ రాజ్యలక్ష్మి తదితరులు



ఎటపాకలో సీనియర్ సిటిజన్లను సన్మానిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు



ముంచంగిపుట్టులో సీనియర్ సిటిజన్‌ను సన్మానిస్తున్న తహసీల్దార్ నర్సమ్మ, సర్పంచ్ సుభాష్‌చంద్ర



మారేడుమిల్లిలోని అవగాహన ర్యాలీలో అధికారులు



రాజవొమ్మంగిలోని ర్యాలీలో పాల్గొన్న తహసీల్దార్ సుబ్రహ్మణ్యాచారి తదితరులు



గంగవరంలోని ర్యాలీలో ఎంపీపీ కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ గంగాదేవి, తహసీల్దార్ శ్రీమన్నారాయణ



వై.రామవరంలో ముగ్గుల పోటీల విజేతలకు బహుమతి అందజేస్తున్న అధికారులు



కూనవరం బస్టాండ్ సెంటర్‌లో మానవహారం

దుంబ్రిగుడ: జిల్లా వ్యాప్తంగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు, పలువురు ప్రముఖులు ఓటు హక్కు ప్రాధాన్యాన్ని వివరించారు. సామాన్యుడి వజ్రాయుధం ఓటు అని, రాజ్యాంగం ఇచ్చిన హక్కు అని ప్రతి పౌరుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 18 ఏళ్లు నిండిని ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. అందరికీ ఓటు హక్కు కల్పించడం సామాజిక బాధ్యత అన్నారు. ఈ సందర్భంగా అధికారులు ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ర్యాలీలు నిర్వహించారు. ఓటరు ఐడీ కార్డులు పంపిణీ చేశారు. ముగ్గుల పోటీలు, క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. సీనియర్ సిటిజన్లను సన్మానించారు.

దుంబ్రిగుడ మండలంలోని గుంటసీమ, సొవ్వ, కించుమండ, కొర్రా తదితర గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ముజీబ్, నాయకులు శ్రీరాములు, సర్పంచ్ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో డీటీ ఎర్రపాత్రుడు, ఆర్ఐ నల్లన్న తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: మండల కేంద్రంలో జరిగిన వేడుకలో తహసీల్దార్ రాజ్యలక్ష్మి, ఆర్ఐ రంగారావు, సిబ్బంది కొండబాబు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పెదబయలు: రెవెన్యూ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ బాబూరావు, ఎంపీపీ బొండా వరహాలమ్మ, వైస్ ఎంపీపీ కె.రాజుబాబు, సర్పంచ్ పి.మాధవరావు, ఎంపీటీసీ సభ్యుడు బొంజుబాబు, వీఆర్వో సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: రెవెన్యూ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ నర్సమ్మ, సర్పంచ్ సుభాష్‌చంద్ర, ఆర్ఐ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, సర్పంచ్ జాకబ్, వైస్ ఎంపీపీ ఎల్.రవికుమార్, సత్యనారాయణరెడ్డి, ఎంపీడీవో వీరా కిషోర్, ఎస్ఐలు రాము, జ్వాల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: తహసీల్దార్ వై.వి.సుబ్రహ్మణ్యాచారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ కె.మురళీకృష్ణ, జెడ్పీటీసీ సభ్యురాలు ఒడుగుల జ్యోతి తదితరులు పాల్గొన్నారు

గంగవరం: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ గంగాదేవి, తహసీల్దార్ శ్రీమన్నారాయణ, సర్పంచ్‌లు పి.రాజమ్మ, అక్కమ్మ, ప్రిన్సిపాల్ కృష్ణ, హెచ్‌ఎంలు సత్యనారాయణ, ఝాన్సీహేస్సన్, అప్పారావు, ఆర్ఐ జిలానీ, మాజీ ఎంపీపీ తీగల ప్రభ తదితరులు పాల్గొన్నారు.

వై.రామవరం: తహసీల్దార్ కె.సుధాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ వీరమళ్ల సుబ్బలక్ష్మి, సర్పంచ్ పల్లాల బాలురెడ్డి, ప్రిన్సిపాల్ ఈశ్వరకృప, ఆర్ఐ తాతారెడ్డి, నాయకులు త్రిమూర్తులు, కనకరాజు, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

కూనవరం: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ కె.అనసూయ, వీఆర్‌ఓలు వెంకన్న, రాజారావు, రామకృష్ణ, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక: డిప్యూటీ తహసీల్దార్ సుబ్బారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ కాక కామేశ్వరి, ఆర్ఐ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



పెదబయలులో ప్ల కార్డులతో విద్యార్థులు, అధికారులు, నాయకులు

యువత అన్ని రంగాల్లో రాణించాలి



విజేతలకు ట్రోఫీలు అందజేస్తున్న ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు

రంపచోడవరం: మండల కేంద్రంలోని డిగ్రీ కాలేజీలో కేంద్ర ప్రభుత్వ, యువజన, క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువ కేంద్రం కాకినాడ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. నెహ్రూ యువకేంద్రం ప్రతినిధి జి.సత్తిబాబు మాట్లాడుతూ పోటీల్లో వాలీబాల్, కబడ్డీ, షాట్‌పుట్, 100 మీటర్ల లాంగ్‌జంప్ తదితర పోటీల్లో సుమారు 160 మంది పాల్గొన్నట్టు చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్విట్ ఇండియా, ఫిట్ ఇండియా కార్యక్రమాల ద్వారా గ్రామీణ, పట్టణ, గిరిజన ప్రాంత యువతను క్రీడల్లో భాగస్వామ్యం చేయడం వలన ఎన్నో ఉద్యోగ అవకాశాలు కలుగుతాయన్నారు. ఆటల్లో విజేతకు ప్రిన్సిపాల్ ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందజేశారు. పీడీ నాగు, వెంకటేష్, కె.ప్రభాకర్, రాజశేఖర్, సునీతకుమార్, చంటిబాబు, సతీష్‌కుమార్, నాని తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు తప్పనిసరి



సుర్మతి పాఠశాలలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఏటీడబ్ల్యూవో తిరిపాల్

జి.మాడుగుల: మండలంలో సుర్మతి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో స్థానిక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఏటీడబ్ల్యూవో అత్తోట తిరిపాల్ సందర్శించారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని గిరిజన విద్యాలయాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి విద్యార్థులకు తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు చేయాలని సూచించారు. పాడేరు ఐటీడీఏ పీవో ఆదేశాల మేరకు ఏజెన్సీలోని విద్యాలయాల్లో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలకు నూరు శాతం విద్యార్థులు హాజరయ్యేలా హెచ్‌ఎంలు, వార్డెన్లుకు తగిన సూచనలు చేశామన్నారు. వైద్య శిబిరంలో సిబ్బందికి సహకరించేందుకు ఒక ఉపాధ్యాయునికి బాధ్యత తీసుకొని విద్యార్థులందరికీ స్క్రీనింగ్ జరిగేలా చూడాలన్నారు. వైద్యాధికారులు, సిబ్బంది సూచించిన ఆరోగ్య సూత్రాలను విద్యార్థులు తప్పనిసరిగా పాటించాలని కోరారు. మండలంలోని ఆశ్రమ, గురుకులం. పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్, కేజీబీవీల్లో వైద్య శిబిరాలు జరిగేలా చర్యలు చేపడుతున్నామన్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శశికాంత్ విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు.

సమస్యలు పరిష్కరించాలి

అడ్డతీగల/గంగవరం: ఉద్యోగ భద్రత కల్పించాలని, సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ కార్యకర్తల సంఘం నాయకులు, సీఐటీయూ ఆధ్వర్యంలో అడ్డతీగల, గంగవరం సీడీపీవో కార్యాలయాల వద్ద ఆందోళన చేశారు. కనీస వేతనాలు అమలుచేయాలని, సెంటర్‌లలో మౌలిక సదుపాయలు కల్పించాలని కోరుతూ అధికారులకు వినతిపత్రం అందజేశారు. నాయకులు రాణి, సుజాత, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన చట్టాలు అమలు చేయాలి

రాజవొమ్మంగి: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద గిరిజన సంఘం నాయకులు బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. గిరిజన చట్టాలను అమలుచేయాలని, పోడు భూములకు త్వరితగతిన హక్కు పత్రాలు అందజేయాలని కోరుతూ తహసీల్దార్ సుబ్రహ్మణ్యాచారికి వినతి పత్రం అందజేశారు. రాజుబాబు, పాపారావు, సత్యనారాయణ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పాండురంగ స్వామి ఆలయంలో పూజలు

పాయకరావుపేట : పట్టణంలో శ్రీరాధా రుక్మిణీ సహిత పాండురంగ దేవస్థానంలో స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారి కల్యాణ మహోత్సవాల్లో భాగంగా బుధవారం పసుపు దంచడం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నెల 28న రథ సప్తమి పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి నరిసే వెంకటేశ్వరరావు, ఆలయ అర్చకులు యియ్యుణ్ణి కృష్ణస్వామి, పలువురు భక్తులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సూచనలు



పాఠశాలలో తనిఖీ చేస్తున్న సర్పంచ్ నాగేశ్వరరావు, ఎంపీడీవో బాపన్నదొర

రాజవొమ్మంగి: చెకుంపాలెం ఎంపీపీ పాఠశాలను ఎంపీడీఓ బాపన్నదొర బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకం అమలు పరిశీలించారు. విద్యార్థుల పఠనా సామర్థ్యం పరిశీలించారు. పిల్లల చదువు అంశంపై ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు. సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు తదితరులున్నారు.

నేడు ఎస్టీ కమిషన్ చైర్మన్ పర్యటన

దుంబ్రిగుడ: మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలను ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ కుంభా రవిబాబు గురువారం పర్యటిస్తున్నట్టు ఎంఈవో వి.త్రినాథరావు ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో జరుగుతున్న గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు.

క్లుప్తంగా

అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు



పూజల్లో పాల్గొన్న భక్తులు

పెదబయలు: పెదబయలు, సీతగుంట హరిహరపుత్ర అయ్యప్ప పీఠంలో బుధవారం విగ్రహ ప్రతిష్ఠ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో స్వామి వారికి సహస్ర కలశాభిషేకం, గోత్రనామాలు, అష్టోత్తరనామాలతో పూజలు చేశారు. గురు స్వామి నిక్కుల వెంకట సుబ్రహ్మణ్యం జరిగిన పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తీర్థ ప్రసాదాలను అందించారు. గురు స్వాములు వీరన్న, గంపరాయి సూరయ్య, వర్తక సంఘం నాయకులు సాంబశివరావు, రాము, శ్రీను, సూరిపడాల్, చిట్టిబాబు, సూరిపడాల్, అజయ్‌కుమార్‌తో పాటు భక్తులు పాల్గొన్నారు.

గ్రామాల్లో గృహ సారథుల నియామకాలు



వివరాలు సేకరిస్తున్న నేతలు

అరకులోయ రూరల్: మండలంలోని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పట్టాసి సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో గృహ సారథుల నియామకాలు చేపట్టారు. మండలంలోని చొంపి గ్రామంలో అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆదేశాల మేరకు బుధవారం నాయకులు సందర్శించి , గృహ సారథుల ఎంపిక ప్రక్రియను చేపట్టారు. మార్కెట్ కమిటీ చైర్మన్ రాజారమేష్, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి శ్రీను, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గురు, నాయకుడు రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ అవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకురాలు శాంతకుమారి తదితరులు

అరకులోయ రూరల్: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో హాత్ సే హాత్ జోడో పేరిట పోస్టర్‌ను పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాచిపెంట శాంతకుమారి ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ చేపడుతున్న జోడో యాత్రకు మద్దతుగా రాష్ట్ర ఏపీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు చేపడుతున్న పాదయాత్రకు మద్దతు తెలియజేస్తున్నట్టు తెలిపారు. ఈనెల 26 నుంచి మార్చి 26 వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. నాయకులు పాల్గొన్నారు.

వేరుశనగ విత్తనాల పంపిణీ



యార్లగడ్డలో రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

వై.రామవరం: పైడుపుట్ట, యార్లగడ్డ గ్రామాల్లో బుధవారం రైతులకు కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా వేరుశనగ విత్తనాలు పంపిణీ చేశారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వీరమళ్ల సుబ్బలక్ష్మి, సర్పంచ్ పల్లాల పద్మావతి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జాతీయ ఆహార భద్రతా మిషన్ పథకంలో భాగంగా 25 మంది రైతులకు 1,250 కేజీల మేలు రకం వేరుశనగ విత్తనాలు అందించారు. కార్యక్రమంలో పాల్గొన్న కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.చిరంజీవి మాట్లాడుతూ యాజమాన్య పద్ధతిలో విత్తన శుద్ధి, విత్తనాలు నాటడం, తెగుళ్ల నివారణ తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ అధికారులు రాంబాబు, ఉషారాణి, వీఏఓలు, నాయకులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి

గంగవరం: మండల కేంద్రంలో బీజేపీ నాయకులతో రాష్ట్ర గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కె.ఉమామహేశ్వరరావు బుధవారం సమావేశం నిర్వహించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం చేయాలన్నారు.సత్యనారాయణమ్మ, వెంకటేశ్వర్లు, రమేష్‌దొర, రాణి తదితరులు పాల్గొన్నారు.